Tholi Aksharam.com

# తొలి అక్షరం

మా అక్షరమే మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : పి. సైదులు, సంపుటి : 01 సంచిక : 163 శుక్రవారం 26-04-2024 పేజీలు : 5

విలేకరులు కావలెను

తొలి అక్షరం తెలుగు దినపత్రిక

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాదరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు.

సీనియర్లు కు ప్రాధాన్యం- కొత్తవారికి కూడా అవకాశం.

నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.

# తెలంగాణ ఎండుతుంటే ఊరుకోవాల్నా?: కేసీఆర్

**హైదరాబాద్: రైతుభరోసా పేరిట ఎకరాకు రూ.15 వేలు ఇస్తామన్న కాంగ్రెస్ పార్టీ.. తీరా తాము ఇచ్చిన రూ.పది వేలు కూడా ఇవ్వడం లేదని బీఆర్ఎస్ అధినేత కే చంద్రశేఖర్‌రావు మండి పడ్డారు. రైతుబంధు ఉంటదో.. ఊడతదో.. అని ఆందోళన వ్యక్తంచేశారు. మిల్లర్ల కాడ కమీషన్లు తీసుకొని, ధాన్యం కొనుగోళ్లను గోల్‌మాల్ చేశారని ఫైరయ్యారు. బోనస్ ధర బోగస్‌గా మారిందని, కళ్యాణలక్ష్మితోపాటు ఇస్తామన్న తులం బంగారం తుస్సుమన్నదని ఎద్దేవా చేశారు. బస్సుయాత్రలో భాగంగా కేసీఆర్ గురువారం భువనగిరిలో నిర్వహించిన రోడ్‌షోలో మాట్లాడారు. ఉన్న తెలంగాణను ఊడగొట్టి కాంగ్రెస్ ముంచితే, గత పదేండ్లలో బీజేపీ భారీగా నష్టం చేసిందని మండిపడ్డారు. పదేండ్లలో తెలంగాణకు ఏమీ ఇవ్వకుండా బీజేపీ మోసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ దొంగ హామీలు ఇచ్చి గద్దెనెక్కి, ఇప్పుడు అమలు చేయకుండా తిప్పలు పెడుతున్నదని మండిపడ్డారు. ఆ రెండు పార్టీలూ తెలంగాణకు ద్రోహం చేశాయని, దేవుడిని అడ్డం పెట్టుకొని ఓట్ల కోసం నాటకాలు ఆడుతున్నాయని బీజేపీ, కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డారు. తనను భగవంతుడు తెలంగాణ కోసమే పుట్టించాడని, తన ప్రాణం ఉన్నంతవరకు తెలంగాణలో ఎవరికి అన్యాయం జరిగినా కొట్లాడుతానని స్పష్టం చేశారు.**

బీజేపీ పదేండ్ల పాలనలో దేశంలో ఏ ఒక్క వర్గానికీ న్యాయం జరగలేదని కేసీఆర్ విమర్శించారు. మేకిన్ ఇండియా, సబ్ కా సాథ్-సబ్‌కా వికాస్ అంటూ నినాదాలు ఇచ్చారని, వాటివల్ల ఎవరికైనా, ఏమైనా లాభం జరిగిందా? అని ప్రశ్నించారు. దేశంలో 18 లక్షల ఉద్యోగ ఖాళీ లు ఉన్నాయని, మోదీ ప్రభుత్వం వాటిని భర్తీ చేయడం లేదని మండిపడ్డారు. 'ఇది న్యాయ మా? అన్యాయమా?' అని ప్రజలను ప్రశ్నించగా.. 'అన్యాయం' అంటూ సమాధానం వచ్చింది. 'బేటీ పఢావో.. బేటీ బచావో అన్నరు. కానీ, ఏ బేటీకైనా పఢాయించిండా? ఏ బేటీనైనా బచాయించిండా? బీజేపీ రాష్ట్రాల్లో మహిళలపై దాడులు జరుగుతున్నా యి.' అని ఆవేదన వ్యక్తంచేశారు. మోదీ పాలనలో రూపాయి విలువ డాలర్‌తో పోల్చితే రూ.83కు దిగజారిందని విమర్శించారు. 'అంతర్జాతీయంగా ఇదీ భారత్ గౌరవం. బీజేపీ పరిపాలన ఫలితం' అని దుయ్యబట్టారు.

తెలంగాణ భారీగా నష్టపోయిందే బీజేపీ వల్ల అని కేసీఆర్ స్పష్టంచేశారు. ఇప్పుడు బీజేపీకి ఓటేస్తే తెల్లారి నుంచే మీటర్లు పెట్టాలంటారని హెచ్చరించారు. కాబట్టి రైతులు ఆలోచించి ఓటేయాలని కోరారు. గతంలో పోరాడి ఎయిమ్స్‌ను భువనగిరి తెచ్చుకున్నామని గుర్తు చేశారు. తాను ఎన్ని లేఖలు రాసినా, ఢిల్లీకి వెళ్లి వినతిపత్రాలు ఇచ్చినా బీజేపీ హయాంలో తెలంగాణకు ఒక్క నవోదయ విద్యాసంస్థగానీ, మెడికల్ కాలేజీ గానీ ఇవ్వలేదని మండిపడ్డారు. ఇప్పు డు బీజేపీ నుంచి పోటీ చేస్తున్న వ్యక్తి, అప్పుడు ఎంపీగా ఉన్నాడని, ఇప్పుడు ఏం ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నాడని నిలదీశారు. గత ఎన్నికల్లో తప్పిపోయి ఓటేస్తే నలుగురు బీజేపీ ఎంపీలు గెలిచారని, అందులో ఒకరు కేంద్ర మంత్రి అయ్యారని చెప్పారు. అయినా వాళ్లు ఒక్క రూపాయి అయినా తెచ్చారా? ఐదు రూపాయల పనైనా చేశారా? అని ప్రశ్నించారు. 'ఇప్పుడు గెలిపిస్తే ఏం చేస్తరు. పుసుపు కలుపుడు, బియ్యం కలుపుడు, అక్షింతలు కలుపుడు, ఊరూరుకు పంచుడు, పులిహోర వండు డు, పదిమందికి పెట్టుడు, ఓట్లు దొబ్బుడు' అని ఎద్దేవా చేశారు. ఎన్నికల్లో యువత ఆలోచించి ఓటేయాలని విజ్ఞప్తి చేశారు.

1956 నుంచి ఇప్పటిదాకా తెలంగాణకు శత్రువే కాంగ్రెస్ పార్టీ, 58 ఏండ్లు గోసపడ్డామని అని కేసీఆర్ పేర్కొన్నారు. 'ఈ తెలంగాణ ఎట్టి పరిస్థితుల్లో సమైక్యవాదుల నుంచి విముక్తి కావాలె అని భగవంతుడు నన్ను తెలంగాణ కోసమే పుట్టించిండు. ఆనాడు ఎవరు లేకు న్నా.. ఎవ్వరు ధైర్యం చేయకపోయినా, కచ్చితంగా ఈ తెలంగాణకు విముక్తి కావాలె, సొంత రాష్ట్రంగా ఉండాలె అని నేను ఒక్కడినే, జగదీశ్‌రెడ్డి వంటి పదిమంది మిత్రులతో కలిసి, ప్రజలను నమ్ముకొని ఉద్యమం మొదలుపెట్టిన. 15 ఏండ్లు నిరాటంకంగా పోరాడితే నాడు కేంద్రం తలవంచి తెలంగాణ



ఇచ్చింది' అని వివరించారు. 'నేను తెచ్చుకున్న రాష్ట్రంలో.. ఒక తల్లి కోడి తన పిల్లలను కాపాడుకున్నట్టు నా ప్రజలను.. ఈ వర్గం, ఆ వర్గం అని లేకుండా అందరినీ ఆదరించుకున్నం. అందరినీ కాపాడినం' అని వివరించారు. తెలంగాణలో 2104కు ముందు రైతులు ఆత్మహత్యలు చేసుకునేవారని, వలసలు పోయేవారని, భగవంతుడి దయవల్ల అవన్నీ బంద్ చేశామని కేసీఆర్ అన్నారు. తెలంగాణ మంచిగైందని సంతోషపడ్డామని, కానీ ఇప్పుడు కాం గ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రాత్రి కరంటు పెట్టబోయి చనిపోయినవాళ్లు, పొలం ఎండిపోతే గుండె ఆగిపోయినోళ్లు 225 మంది దాకా ఉన్నారని ఆవేదన వ్యక్తంచేశారు. వాళ్లను పరామర్శించి, కుటుంబాలను ఆదుకోవాలని సీఎంను కోరితే పట్టించుకోలేదని మండిపడ్డారు. గతంలో రైతుబీమా ప్రవేశపెట్టామని, రైతు మరణిస్తే రూ.5 లక్షలు వారంలోనే వాళ్ల ఇంటికి డబ్బులు వచ్చేవని చెప్పారు. కానీ ఇప్పుడు సీఎంగానీ, మంత్రులుగానీ, ఎమ్మెల్యేలు గానీ పరామర్శించిన పాపాన పోలేదని దుయ్యబట్టారు. 'రైతులంటే మీకు కనవడుతలేరా? అంత అగ్గువ అయిపోయిన్రా? అధ్వా నం అయిపోయిన్రా?' అని మండిపడ్డారు. రైతుల వివరాలను 48 గంటల్లో పంపితే ఆదుకుంటా అని సీఎం చెప్తే.. తాను నాలుగు గంట్లలోనే ఫొటోలు, ఫోన్ నంబర్లతో సహా పంపానని కేసీఆర్ గుర్తు చేశారు. అయినా ఇప్పటివరకు ఎవ్వరూ పరామర్శించలేదని చెప్పారు. 'రైతులకు ఏం బాధ ఇది, నా రైతులకు ఎందుకు రావాలె, నేను మంచిగ చేసుకున్న తెలంగాణ, మంచిగ పంటలు పండిన తెలంగాణ ఎందుకు నాశనం కావాలె' అని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వైఎస్ హయాంలో ప్రారంభిస్తే, కాంగ్రెస్ చేసిందంటూ తాము ఆపలేదని, అందరికీ ఇచ్చామని గుర్తు చేశారు. కానీ, ఇప్పుడు ఒక్క ప్రైవేట్ కాలేజీకి కూడా ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వలేదని మండిపడ్డారు. ఐదు నెలలుగా కాలేజీల్లో ఉద్యోగులకు జీతాలు ఇవ్వడం లేదని చెప్పారు.

## మిథున్ రెడ్డి పిఠాపురం వెళ్లి పవన్ కల్యాణ్ ను ఓడిస్తాడట... బచ్చా! : చంద్రబాబు



అన్నమయ్య జిల్లా: అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరులో నిర్వహించిన ఎన్డీయే కూటమి సభలో టీడీపీ అధినేత చంద్రబాబు ప్రసంగించారు. ముఖ్యమంత్రి జగన్ ఒక అహంకారి అని, రాష్ట్రాన్ని దోచేసిన ఆ వ్యక్తిని ఇంటికి పంపించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఐదేళ్ల పాటు పరదాలు కట్టుకుని తిరిగాడని విమర్శించారు. ఇక్కడే ఉన్న కిరణ్ కుమార్ రెడ్డి గారు కూడా ముఖ్యమంత్రిగా పనిచేశారు, నేను 14 ఏళ్ల పాటు ముఖ్యమంత్రిగా ఉన్నాను... ఏనాడైనా మేం పరదాలు కట్టుకుని తిరిగామా? అని చంద్రబాబు ప్రశ్నించారు. "ఇప్పుడు పరదాలు తీసేసి వస్తున్నాడు... 24 రోజుల పాటు సిద్ధం అన్నాడు, మళ్లీ మేమంతా సిద్ధం అన్నాడు... నిన్ను ఓడించడానికి ప్రజలు కూడా సిద్ధం. ఈ రైల్వే కోడూరుకు ఒక్క మంచి పనిచేశాడా, కనీసం కడపకు ఒక్క పని చేశావా? మంచి పనులు చేసుంటే చెప్పుకో. ఇక్కడే అన్నమయ్య డ్యాం ఉంది... కొట్టుకుపోయింది. అన్నమయ్య ప్రాజెక్టు కాపాడలేని ఈ చెత్త ముఖ్యమంత్రి మూడు రాజధానులు కడతాడంట. అన్నమయ్య ప్రాజెక్టు ప్రమాదంలో ఇళ్లు కోల్పోయిన వారికి ఇళ్లు కట్టించలేని ముఖ్యమంత్రి మూడు రాజధానులు కడతా అంటే ఎవరైనా నమ్ముతారా?

మూడు రాజధానుల పేరుతో ఈ రాష్ట్రాన్ని అడ్రస్ లేకుండా చేసిన వ్యక్తి జగన్. ఇతను అహంకారి మాత్రమే కాదు ఒక సైకో మనస్తత్వం ఉన్న వ్యక్తి. అందుకే నేను పిలుపునిస్తున్నా... సైకో పోవాలి కూటమి రావాలి. ప్రజల జీవితాల్లో ఏమైనా మార్పు వచ్చిందా? ఖర్చులు మాత్రం పెరిగాయి. దీనికి కారణం పాలకుడే. నేను చాలా మంది సీఎంలను చూశాను. ఇద్దరం మాజీ ముఖ్యమంత్రులం ఇక్కడే ఉన్నాం. ఇంత చెత్త ముఖ్యమంత్రిని నా జీవితంలో ఎప్పుడూ చూడలేదు. కరెంటు చార్జీలు 9 సార్లు పెంచాడు. రూ.200 వచ్చే కరెంటు బిల్లు ఇప్పుడు రూ.1000 వస్తోంది. పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయి, ఆర్టీసీ చార్జీలు పెంచారు, మద్యం ధరలు పెంచారు. ఈ ప్రభుత్వంలో అమ్ముతున్న మద్యం తాగి మా ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయి, కూటమి అధికారంలోకి వచ్చాక నాణ్యమైన మద్యం ఇవ్వండి... ఈ జలగ మమ్మల్ని దోచేస్తున్నాడు... మమ్మల్ని ఆదుకోండి అని ఓ తమ్ముడు ప్లకార్డు పెట్టి చెబుతున్నాడు. ఒకప్పుడు క్వార్టర్ బాటిల్ రూ.60... ఇప్పుడది రూ.200! ఆ రూ.140 జగన్ జేబులోకి పోతున్నాయి. బాధ్యతలేని ముఖ్యమంత్రి నాసిరకం మద్యంతో ఆడబిడ్డల పుస్తెలు తెంపేస్తున్నాడు ఈ ముఖ్యమంత్రి జలగ. ఇక్కడ పాపాల పెద్దిరెడ్డి ఉన్నాడు. ఆయన మంత్రి, ఆయన తమ్ముడొక ఎమ్మెల్యే, ఆయన కొడుకు ఒక ఎంపీ. వీళ్లు ఏం ఒరగబెట్టారు? ఎంపీ ఏమైనా పనిచేశాడా? ఒక్కటి మాత్రం జరిగింది. బెరైటీస్ గనులను దోచేసి వేల కోట్లు కొల్లగొట్టారు. నేను ఉన్నప్పుడు, కిరణ్ కుమార్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు ఎర్రచందనం దొంగలను కట్టడి చేశాం. కానీ ఈ దుర్మార్గులు వచ్చాక స్మగ్లర్లను ప్రోత్సహించారు. ఇక్కడి ఎమ్మెల్యే కూడా ఆ స్మగర్లలో ఒక భాగం. గనుల్లో, మద్యంలో, ఇసుకలో దోచుకున్న డబ్బుతో ఎన్నికలకు వస్తున్నారు. ఇక్కడ పెద్దిరెడ్డి అరాచకాలు అర్థం కావడంలేదు. నేను కన్నెర్ర చేస్తే పెద్దిరెడ్డి ఇంట్లోంచి బయటికి వచ్చేవాడా? ఆవులాపల్లి రిజర్వాయర్ పేరిట రూ.600 కోట్ల పని చేయకుండా దోచేసిన వ్యక్తి ఈ పెద్దిరెడ్డి. ఎన్జీటీ రూ.100 కోట్ల జరిమానా వేసినా, సిగ్గులేని ఈ ప్రభుత్వం రూ.25 కోట్ల ప్రజధనాన్ని ఎన్జీటీకి కట్టారు. తప్పు ప్రభుత్వానిది, శిక్ష ప్రజలకా? హంద్రీనీవా, గాలేరు-నగరి పనులు జరిగాయా? నీళ్లు వచ్చాయా? ఇక్కడ నీళ్లు తీసుకురాకుండా, హంద్రీనీవాకు సమాంతరంగా గండికోట నుంచి ప్రాజెక్టు మంజూరు చేసి పెద్దిరెడ్డి రూ.1500 కోట్లు కొట్టేశాడు. ఇవన్నీ మేం చెప్పాం, పోరాడాం... దాంతో అంగళ్లులో నాపైనా, 600 మంది టీడీపీ కార్యకర్తలపైనా కేసులు పెట్టారు. పెద్దిరెడ్డీ నీ పనైపోయింది. నీ కుటుంబ పాలనకు ప్రజలు చరమగీతం పాడతారు. నీ దగ్గర డబ్బులు ఉంటే మా దగ్గర ప్రజాబలం ఉంది. ఇక్కడ ఉండే మిథున్ రెడ్డి పిఠాపురం వెళ్లి పవన్ కల్యాణ్ ను ఓడిస్తాడట... బచ్చా! పవన్ కల్యాణ్ ను నువ్వా ఓడించేది? నిన్ను ప్రజలు ఇక్కడే పూడ్చిపెడతారు. ఇంకోపక్క, పుడింగి పెద్దిరెడ్డి కుప్పానికి వెళ్లి నన్ను ఓడిస్తాడట. నడమంత్రపు సిరితో కొవ్వెక్కి కొట్టుకుంటున్నారు. జనసైనికులు, టీడీపీ కుటుంబ సభ్యులు, బీజేపీ సైనికులు నిన్ను, నీ కుటుంబాన్ని రాజకీయంగా భూస్థాపితం చేసేందుకు సిద్ధంగా ఉన్నారు. జగన్ ప్రతి ఎన్నికలకు ఏదో ఒక కొత్త విషయంతో వస్తాడు. 2014లో తండ్రి లేనివాడ్నంటూ వచ్చాడు. ఏదో రకంగా సానుభూతి పొందాలనేది అతడి ప్రయత్నం. ఇక్కడే కిరణ్ కుమార్ రెడ్డి ఉన్నాడు. ఇప్పుడాయన బీజేపీలో, నేను టీడీపీలో ఉన్నా. మేమిద్దరం కలిసి పాల్గొంటున్న రెండో సభ ఇది.

## ఫ్లెక్సీ వార్..మోదీ హామీలే టార్గెట్

**- కాంగ్రెస్ వినూత్న ప్రచారం -పదేండ్ల మోసం.. వందేండ్ల విధ్వంసం -నయవంచన పేరుతో వెలిసిన ఫ్లెక్సీలు**

**- బీజేపీ తీరు.. మోదీ మోసాలను ఎండగట్టే విధానం - అందరినీ ఆలోచింపజేలా ఆకర్షణీయమైన డిజైన్లు**

**- గాంధీ భవన్‌లో వాల్ పోస్టర్లు రిలీజ్ చేసిన సీఎం, డిప్యూటీ సీఎం**




హైదరాబాద్: 2014 ఎన్నికల సమయంలో సంవత్సరానికి రెండు కోట్లు చొప్పున ఉద్యోగాలు ఇస్తామని ప్రధాని మోదీ హామీ ఇచ్చారని.. మరి మీ పదేళ్ల పాలనలో 20 కోట్లు ఉద్యోగాలు ఇచ్చారా? అని కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చిన ఫ్లెక్సీలో ప్రశ్నించారు. తెలంగాణకు ఒక్క యూనివర్సిటీ కూడా ఇవ్వని బీజేపీ ప్రభుత్వం.. కృష్ణా జల్లాలో ఆంధ్రాకే ఎక్కువ వాటా ఇచ్చిందని పేర్కొన్నారు. పదేండ్లలో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వలేదన్న అంశాన్ని కూడా హైలైట్ చేశారు.గతంలో తాము అధికారంలోకి వస్తే నిత్యావసరాలతో పాటు పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల్ని తగ్గిస్తామని మోదీ హామీ ఇచ్చారని.. కానీ, అందుకు భిన్నంగా వాటి ధరలు ఆకాశాన్నంటాయని రాసుకొచ్చారు. ధరలు పెంచేసి, పేదలపై ఆర్థిక భారం మోపారంటూ ఆరోపించారు. అందరికీ ఇళ్లు నిర్మించి ఇస్తామని చెప్పి, ఆ హామీని తుంగలో తొక్కేశారని ఫ్లెక్సీని డిజైన్ చేశారు.అలాగే.. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని ప్రధాని మోదీ మాటిచ్చారని, అవినీతిని కూడా రూపుమాపుతామని చెప్పారని, ఈ పదేళ్లలో అవి జరిగాయా? అని ప్రశ్నిస్తున్నట్టు ఫ్లెక్సీలో చిత్రాలను డిజైన్ చేశారు. విదేశాల్లో నల్లధనాన్ని వెనక్కు తీసుకొచ్చి, ఒక్కొక్కరి ఖాతాలో 15 లక్షలు వేస్తామని మోదీ హామీని గుర్తు చేస్తూ.. మా 15 లక్షలు ఎక్కడ అని నిలదీశారు. సరిహద్దులో చైనా భారత భూభాగాన్ని ఆక్రమిస్తుంటే.. చైనా ఒక్క అంగుళం కూడా ఆక్రమించలేదంటూ అబద్ధాలు చెప్తున్నారని పేర్కొన్నారు. తీవ్రవాదాన్ని నిర్మూలిస్తామన్న మాటని సైతం గాలికొదిలేశారన్న అర్థం వచ్చేలా ఫ్లెక్సీలో ఫొటోల్ని అమర్చారు. ఇప్పుడీ వాల్ పోస్టర్లు అందరినీ ఆలోచనలో పడేశాయి.. కేంద్రంలోని బీజేపీ తీరును, ప్రధాని మోదీ చేసే మోసాలను ఆలోచింపజేసేలా ఉన్నాయని అంతా చర్చించుకుంటున్నారు.

## రఘునందన్ రావును గెలిపించండి... తెలంగాణలో 12 సీట్లు ఇవ్వండి: అమిత్ షా

**- నరేంద్ర మోదీని మూడోసారి ప్రధానిని చేద్దామని అమిత్ షా పిలుపు**

**- అయోధ్య రామమందిరం కోసం, కశ్మీర్‌ను భారత్‌లో అంతర్భాగం చేసేందుకు మోదీ కృషి చేశారని ప్రశంస**

**- బీజేపీ వస్తే విమోచన దినోత్సవం నిర్వహిస్తామని హామీ**



హైదరాబాద్: మెదక్ నుంచి పార్టీ అభ్యర్థి రఘునందన్ రావును భారీ మెజార్టీతో గెలిపించాలని కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో బీజేపీ కనీసం 12 లోక్ సభ స్థానాల్లో గెలిపించాలన్నారు. లోక్ సభ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి 400 స్థానాల్లో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. నరేంద్ర మోదీని మూడోసారి ప్రధానిని చేద్దామని పిలుపునిచ్చారు. సిద్దిపేటలో ఏర్పాటు చేసిన బీజేపీ విశాల జనసభ బహిరంగసభలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... అయోధ్యలో రామమందిరం కోసం ప్రధాని మోదీ కృషి చేశారన్నారు. కశ్మీర్‌ను భారత్‌లో శాశ్వతంగా అంతర్భాగం చేసేందుకు మోదీ ఎంతో చేశారన్నారు. తెలంగాణలో విమోచన దినోత్సవం నిర్వహించాల్సి ఉందన్నారు. మజ్లిస్ పార్టీకి భయపడి బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు విమోచన దినోత్సవాన్ని నిర్వహించడం లేదని ఆరోపించారు. బీజేపీ వచ్చాక సెప్టెంబర్ 17న తప్పకుండా విమోచన దినోత్సవాన్ని నిర్వహిస్తామని హామీ ఇచ్చారు.ఈ పదేళ్ల కాలంలో దేశంలో ఎన్నో సమస్యలను పరిష్కరించామని... జమ్ము కశ్మీర్‌లో ఆర్టికల్ 370ని తొలగించామని చెప్పారు. తెలంగాణను ఢిల్లీకి ఏటీఎంగా మార్చేశారని ఆరోపించారు. మోదీ మూడోసారి ప్రధాని అయ్యాక తెలంగాణలో అవినీతి లేకుండా చేస్తామన్నారు. సమగ్ర తెలంగాణ వికాసం బీజేపీతోనే సాధ్యమని పేర్కొన్నారు.

## బీజేపీకి 400 సీట్లు.. మూడోసారి మోడీ ప్రధాని.. గుజరాత్ సీఎం

2లో

# కాంగ్రెస్ చెప్పే మాటలేమో ఆకాశంలో...చేతలేమో పాతాళంలో

-కాంగ్రెస్ అహంకారాన్ని ఎంపీ ఎన్నికల ద్వారా దెబ్బ కొట్టాలి

-సమిష్టిగా కృషి చేస్తే వరంగల్ పార్లమెంట్ మనదే

-ఉద్యమకారుడు మారేపల్లి సుధీర్ కుమార్ ని వరంగల్ ఎంపీగా గెలిపిద్దాం

-గులాబీ సంద్రంగా మారిన తొర్రూర్ మండలం...వేల సంఖ్యలో పాల్గొన్న పార్టీ శ్రేణులు

-ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్, బీజేపీలు చేసిన మోసాలపై చర్చించండి

-మాజీ మంత్రులు,ఎమ్మెల్యేలు తన్నీరు హరీష్ రావు,ఎర్రబెల్లి దయాకర్ రావు





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),ఏప్రిల్25:** ప్రజల సమస్యలే ఎజెండాగా,కాంగ్రెస్, బీజేపీ మోసాలను ఎండగడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో కొట్లాడుదామని మాజీ మంత్రివర్యులు సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు,మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండల కేంద్రంలో గురువారం పిఎస్ఆర్ స్కూల్ మైదానంలో పాలకుర్తి నియోజకవర్గ వరంగల్ పార్లమెంటు ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొని పార్లమెంటు ఎన్నికలపై పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు.గత అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో చాలా స్థానాల్లో స్వల్ప మెజారిటీ తేడాలో కాంగ్రెస్ విజయం సాధించింది.అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పై వంద రోజుల్లోనే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చింది.పార్లమెంటు ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీకే విజయావకాశాలు మెండుగా ఉన్నాయి.కాంగ్రెస్ మోసపు హామీలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలి.రాష్ట్రంలో 8 నుంచి 10స్థానాల్లో బీఆర్ఎస్ గెలిచే ఛాన్స్ ఉందని పలు సర్వే సంస్థలు చెబుతున్నాయి.కొందరు స్వార్థ ప్రయోజనాల కోసం లబ్ధి పొందిన నాయకులు పార్టీని వీడి వెళ్తున్నారు.అరచేతిలో వైకుంఠం చూపి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది.రుణమాఫీ, రైతు భరోసా, ఇంట్ల ఇద్దరు ముసళోళ్లు ఉండే ఇద్దరికీ 4 వేలు ఇస్తా అంటూ డైలాగులు కొట్టి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిండు.డిసెంబర్ 9 నాడు 2 లక్షల రుణమాఫీ చేస్తా అని రేవంత్ రెడ్డి అన్న మాటను గుర్తు చేసుకోవాలె. ఇప్పుడు ఆగస్ట్ 15 లోపు రుణమాఫీ చేస్తా అని కొత్త పాట ఎత్తుకున్నాడు.రైతులు కర్రు కాల్చి వాత పెడతారన్న భయంతో కొత్త వాయిదా పెట్టిండు. రుణమాఫీ కావాలన్న, రూ.2500 కావాలన్న, ముసలోళ్లకు రూ.4 వేలు కావాలన్నా బీఆర్ఎస్ గెలవాల్సిందే.లేదంటే రేవంత్ రెడ్డి ఉన్న అన్ని పథకాలను ఇచ్చ కొట్టుడు ఖాయం. రైతు బంధు ఏమైందయ్యా అంటే ఓ మంత్రి చెప్పుతోని కొడుతా అంటాడు. గౌరవ కేసీఆర్ గారు 70 లక్షల మంది రైతుల ఖాతాలో రూ. 70 వేల కోట్ల రూపాయల జమ చేసిండు.రైతులు ఇప్పుడు చెప్పుతో కొట్టినట్లు కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాల్సిన అవసరముంది.కేసీఆర్ ఉన్నప్పుడు కడుపు నిండా నీళు,, 15 రోజుల్లో పంట కొనుగోళ్లు ఉంటుండె. కాంగ్రెస్ వచ్చింది. కరువును తీసుకొచ్చింది. ఇవ్వాల గ్రామాల్లో పరిస్థితి అధ్వాన్నంగా తయారైంది.మళ్లీ పాత రోజులను కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చింది. మనం చేసిన మంచి పనులను ప్రజలకు చెప్పుకోవటంలో విఫలమయ్యాం. బీజేపీ, కాంగ్రెస్ చేసిన, చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించటమే మన పని.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఉద్యోగాల నోటిఫికేషన్ ఇచ్చిందా అని అన్నారు.మరి నోటిఫికేషన్ ఇవ్వకుండా మన ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగాలను తమ ఖాతాలో వేసుకుంటున్నారు. మాటలేమో ఆకాశంలో చేతలేమో పాతాళంలో అని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం మీద ప్రజలకు భ్రమలు తొలగిపోయాయి.కర్రు కాల్చి వాత పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారు.కొంతమంది పార్టీ వదిలి వెళ్లే నాయకులు ఉన్నప్పటికీ...కార్యకర్తలు మాత్రం బలంగా ఉన్నారు.రాష్ట్రంలో లక్షల ఎకరాల్లో పంటలు ఎండి రైతన్న కన్నీళ్లు పెడుతుంటే..కనీసం చీమ కుట్టినట్టయినా లేదు ఈ కర్కశ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరితో నీళ్లందక ఎండిన పంట పొలాలతో రైతులు గోసపడుతున్నారు.గత సంవత్సరం నీరు సంవృద్ధిగా ఉండేదని... ఇప్పుడు పొలమంతా ఎండిపోయింది అని రైతులు గగ్గోలు పెడుతున్నారు అని తెలిపారు.60 ఏళ్లుగా జరగని అభివృద్ధి గత 10 సంవత్సరాలలో అన్ని రంగాల్లో మన పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధి చెందింది.గత ఐదు సంవత్సరాలలో 4200 కోట్లతో పాలకుర్తి నియోజకవర్గం లో అభివృద్ధి పనులు సంక్షేమ కార్యక్రమాలు చేశామని తెలిపారు.కాంగ్రెస్ పాలనలో బస్సు మినహా అంతా తుస్సే. ఏమైంది మీ హామీలు ఏమైంది మ్యానిఫెస్టోలో ఇచ్చిన పథకాలు.అసలు వస్తాయా అన్న సందేహం ప్రజల్లో వచ్చేసింది.కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలో తుక్కు తుక్కుగా ఓడిస్తారని దేవుడి మీద ప్రమాణాలు చేస్తున్నారు.సీఎం రేవంత్ రెడ్డి ఆగస్టు 15 తేదీ లోపు రుణమాఫీ చేస్తావా, చేయవా ప్రజలకు తెలియజేయాలి,చేయకపోతే నువ్వు రాజీనామా చేయాలి.ఏదో ఒకటి చేయి.కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో ప్రజలు ఓటు వేయరు. అధికారంలోకి రాగానే కాంగ్రెస్ పార్టీ వృద్ధులకు పించన్ రూ.4 వేలు వేస్తా అని ఇవ్వలేదు.ప్రజలకు బాకి ఉన్నారు.రాష్ట్రంలో మహిళలందరికీ రూ.2500 ఇస్తా అన్నావ్ ఇవ్వలేదు, రాష్ట్రంలో మహిళలకు కాంగ్రెస్ పార్టీ రూ.10 వేలు బాకీ పడింది.కాంగ్రెస్ తీరు ఓడ దాటే దాక ఓడ మల్లన్న.. ఓడ దాటాక బోడ మల్లన్న అన్నట్లు ఉంది.ప్రజలు మోసపోతారు అని రేవంత్ రెడ్డి బహిరంగంగా ఒక ఛానల్ ఇంటర్వ్యూ లో చెప్పారు.కానీ ప్రజలు ప్రతిసారి అలా మోసపోరు రేవంత్ రెడ్డి అది గుర్తు పెట్టుకోండి. కాంగ్రెస్ పార్టీకి ఈ ఎన్నికల్లో బుద్ది చెప్పాలి. ప్రజలు కేసిఆర్ వైపు, మీ వైపు చూస్తున్నారు, ప్రజలకు కాంగ్రెస్ అబద్ధాలు, మోసాలను చెప్పండి.కాంగ్రెస్ చెప్పిన 6 గ్యారంటిలను అమలు చేయలేదు.ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ప్రజలు చిత్తు చిత్తుగా ఓడిస్తారు.కాంగ్రెస్ పార్టీ అహంకారాన్ని దించాలంటే వారిని ఓడించాల్సిన అవసరం ఉంది. గ్యారెంటీ లను అమలు చేసేందుకు కాంగ్రెస్ పార్టీకి 100 రోజులు పూర్తి సమయం దాటిపోయిన వాటిని అమలు చేయలేదు. కాంగ్రెస్ తప్పిదాల కారణంగా రాష్ట్ర ప్రజలు శిక్ష అనుభవిస్తున్నారు.ప్రజా పాలన అని సిఎం ఒక్కరోజు ప్రజలను కలిసి ఆ తరువాత గేట్లు వేపించారు.కాంగ్రెస్ పార్టీ మాటలు కోటలు దాటినాయి.చేతలు మాత్రం గడప దాటడం లేదు.మొన్న ఎన్నికల్లో కాంగ్రెస్ అబద్ధాలు ఊరంతా చుట్టి వచ్చినాయి, మన నిజం మాత్రం గడప కూడ దాటలేదు. చెప్పుకోవడంలో మనం విఫలం చెందినం.కాంగ్రెస్ పార్టీనీ బొంద పెట్టేందుకు ప్రజలు మే 13 కోసం ఎదురు చూస్తున్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మన రాష్ట్రాన్ని మనం చాలా అభివృద్ధి చేసుకున్నాం.కేసీఆర్ కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని బస్సు యాత్ర మొదలు పెట్టారు.కాళేశ్వరం ప్రాజెక్ట్ లో రెండు పిల్లర్లు పాడైతే వాటిని మరమ్మతులు చేయాల్సింది పోయి నీరు మొత్తం సముద్రంలోకి విడిచి పెట్టారు.కాంగ్రెస్ పార్టీ చెప్పిన అబద్ధపు హామీలను ప్రజలు నమ్మి మోసపోయారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీని అనవసరంగా గెలిపించామని తల పట్టుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి శ్రీ మారేపల్లి సుధీర్ కుమార్,ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య, మాజీ స్పీకర్ మధుసూదనా చారి,మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్,మాజీ ఎమ్మెల్యే నన్నపనేని సురేందర్,మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య మరియు వేల సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొని సభను విజయవంతం చేశారు.

## బీజేపీకి 400 సీట్లు.. మూడోసారి మోడీ ప్రధాని.. గుజరాత్ సీఎం

- బండిని భారీ మెజారిటీతో గెలిపించండి

- గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్

కరీంనగర్: పార్లమెంటు ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి 400 పైచిలుకు సీట్లు ఖాయమని గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ తెలియజేశారు. గురువారం కరీంనగర్ ఎస్ఆర్ఆర్ కళాశాల వద్ద బండి సంజయ్ నామినేషన్ కార్యక్రమానికి హాజరై ప్రసంగించారు. ఇప్పటికే బీజేపీకి ఒక ఎంపీ స్థానం వచ్చిందని, 400కు పైగా స్థానాలను గెలిచి ప్రధానిగా మూడోసారి నరేంద్ర మోడీ ప్రమాణ స్వీకారం చేయడం ఖాయం అయిపోయిందన్నారు. %కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి మాట్లాడుతూ%% తెలంగాణలో 17సీట్లు బీజేపీ గెలవబోతుందన్నారు. బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ%% కాంగ్రెస్ పార్టీ టీం కు కెప్టెన్ లేడని, తమ కెప్టెన్ నరేంద్ర మోడీ అన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ ఒక్కటేనని, వారి మాయమాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దన్నారు.

లోక్ సభ ఎన్నికల్లో ఇప్పటికే గుజరాత్ లోని సూరత్ లోక్ సభ స్థానాన్ని బీజేపీ ఏకగ్రీవంగా గెలుచుకుంది. ఇంకా 399 సీట్లలో మనం గెలిపించాలన్నారు. నరేంద్ర మోదీ నేతృత్వంలో 400 సీట్లలో విజయం సాధిస్తామని, మోదీజీ మూడోసారి ప్రధానమంత్రి కానున్నారన్నారు. మోదీని ఆశీర్వదిస్తే తెలంగాణ సంక్షేమాన్ని చూసుకుంటారన్నారు. నరేంద్ర మోదీ పాలనలో ప్రపంచవ్యాప్తంగా భారతదేశ గౌరవం పెరిగిందన్నారు. భారత విద్యార్థులను సురక్షితంగా స్వదేశానికి తీసుకువచ్చారని, రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపిన ఘనత నరేంద్ర మోదీ కే దక్కుతుందన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు షెడ్యూల్ విడుదల

- పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు షెడ్యూల్ విడుదల

- పల్లా రాజీనామాతో ఉప ఎన్నిక

- మే 2 నుంచి నామినేషన్స్

- తొమ్మిది వరకు స్వీకరణ మే 27న పోలింగ్

**హైదరాబాద్ :** వరంగల్ -ఖమ్మం - నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు సంబంధించిన షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం నేడు విడుదల చేసింది. ఈ ఉప ఎన్నికకు సంబంధించిన నోటిఫికేషన్ మే 2వ తేదీన జారీ కానుంది. మే 2 నుంచి 9వ తేదీ వరకు నామినేషన్లను స్వీకరించనున్నారు. 10వ తేదీన నామినేషన్లను పరిశీలించనున్నారు. నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ మే 13. ఈ ఉప ఎన్నికకు మే 27వ తేదీన పోలింగ్ నిర్వహించనున్నారు.27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగనుంది. జూన్ 5వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. వరంగల్ - ఖమ్మం - నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఉన్న పల్లా రాజేశ్వర్ రెడ్డి..




2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. దీంతో ఈ పట్టభద్రుల నియోజకవర్గానికి ఉప ఎన్నిక అనివార్యమైంది.

# దేశంలో మతపరమైన రిజర్వేషన్లు తీసుకురావాలని కాంగ్రెస్ చూస్తోంది: కేంద్రమంత్రి రాజ్ నాథ్ సింగ్

- కాంగ్రెస్ మేనిఫెస్టోపై విమర్శలు చేసిన కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్

- మేనిఫెస్టోలో సచార్ కమిటీ ప్రతిపాదనలు రిఫరెన్స్ గా చూపించడమే అందుకు నిదర్శనమన్న కేంద్రమంత్రి

- కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అగ్నిపథ్ ను రద్దు చేస్తుందన్న రాజ్ నాథ్ సింగ్

**ఢిల్లీ:** త్రివిధ దళాలతోపాటు దేశంలోని అన్ని సంస్థల్లోనూ కాంగ్రెస్ పార్టీ మతపరమైన రిజర్వేషన్లు ప్రవేశపెట్టాలని చూస్తోందని కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ అన్నారు. విశాఖపట్టణంలోని ఓ ఎన్నికల సభలో ఆయన పాల్గొని మాట్లాడారు.

కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో చూస్తుంటే దేశంలోని అన్ని సంస్థల్లోనూ మతపరమైన రిజర్వేషన్లను ప్రవేశపెట్టాలని అర్థమవుతోందని చెప్పారు. మతపరమైన రిజర్వేషన్ల కోసం సచార్ కమిటీ నివేదికను కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో రిఫరెన్స్ చూపించడమే ఇందుకు నిదర్శనమన్నారు. యునైటెడ్ ప్రొగ్రెసివ్ అలయెన్స్ (యూపీఏ) ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలినాళ్లలో దేశంలోని ముస్లింల సామాజిక, ఆర్థిక, విద్య స్థితిగతులను సచార్ కమిటీ అధ్యయనం చేసి నివేదికను సమర్పించిందని చెప్పారు. హిందువులు, ఇతర వెనుకబడిన కులాల కంటే కూడా దేశంలో ముస్లింలు బాగా వెనుకబడి ఉన్నట్లు వారిని అభివృద్ధిలో భాగస్వామ్యం చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సచార్ కమిటీ నివేదికలో పేర్కొందని రాజ్ నాథ్ సింగ్ తెలిపారు. తాజాగా కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో కూడా సచార్ కమిటీ నివేదికతో ప్రభావితమై తయారు చేసినట్లుగా ఉందని రాజ్ నాథ్ సింగ్ పేర్కొన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో సెక్షన్ 3, 6 మైనార్టీ వర్గాల గురించే ప్రత్యేకంగా కేటాయించినట్లు రాజ్ నాథ్ సింగ్ తెలిపారు. విద్య, ఉద్యోగాల్లో మైనార్టీ వర్గాలను ప్రోత్సహించేందుకు కాంగ్రెస్ పార్టీ తోడ్పడుతుందని మేనిఫెస్టోలో పేర్కొన్నట్లు రాజ్ నాథ్ సింగ్ తెలిపారు.

సెక్షన్ 6లో అయితే మైనారిటీ వర్గాలు విద్య, వైద్యం, ఉద్యోగాల్లో వారి మత వాటాను పొందుతారని కాంగ్రెస్ హామినిస్తున్నట్లుందని, దీని ప్రకారం బ్యాక్ డోర్ ద్వారా అన్ని వ్యవస్థల్లోనూ, త్రివిధ దళాల్లోనూ మతపరమైన రిజర్వేషన్లు ప్రవేశపెట్టేందుకు ప్రయత్నిస్తుందని రాజ్ నాథ్ సింగ్ చెప్పారు. మతపరమైన రిజర్వేషను అని కాంగ్రెస్ పార్టీ ఎక్కడా పేర్కొనకుండా తెలివిగా మేనిఫెస్టోను తయారు చేసిందన్నారు. ఒకవేళ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అగ్నిపథ్ పథకాన్ని రద్దు చేస్తామని, ఇండియన్ ఆర్మీలో పాత రిక్రూట్ మెంట్ విధానాన్ని తిరిగి తీసుకొస్తామని ఆ పార్టీ చెప్పిందని రాజ్ నాథ్ సింగ్ గుర్తు చేశారు.

## వరంగల్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశానికి హాజరైన బానోత్ రాజ్ కుమార్



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),ఏప్రిల్25:** మహబూబాబాద్ జిల్లా తోర్రూర్ మండల కేంద్రంలో పాలకుర్తి నియోజకవర్గ వరంగల్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశానికి హాజరైన బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ రాజ్ కుమార్,సోమరపు కుంట తండ గ్రామ పార్టీ అధ్యక్షులు బానోత్ వెంకన్న నాయక్,మరియు తిరుపతి నాయక్,రెడ్యా నాయక్,సంపత్ నాయక్ ప్రజా ప్రతినిధులు

## మానవత్వం చాటుకున్న స్వచ్ఛంద సమాజ సేవకుడు అయిన బిజ్జల నగేష్



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),ఏప్రిల్25:** ఆళ్లగడ్డ పట్టణ శివార్లలోని హైవే గార్డెన్ సమీపంలో గురువారం ఉదయం 7 గంటలకు మోటార్ సైకిల్ ప్రమాదంలో గాయపడిన నంద్యాల వెంకటేష్ అనే యువకుడిని ఆళ్లగడ్డకు చెందిన స్వచ్ఛంద సమాజ సేవకుడు అయిన బిజ్జల నగేష్ తన ఆటోలో నిమిత్తం ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వెళ్లి చేర్పించి తన మానవత్వం చాటుకున్నారు.మానవత్వం మరిచిపోతున్న ఈ రోజులలో స్వచ్ఛంధ సేవకుడైన నగేష్ కోతులు మూగజీవులకు నీటిని పండ్లను అందించడమే కాకుండా తన ఆటోలో గర్భవతులు బాలింతలు ఎక్కడ కనపడినా వారికి తన ఆటోలో ఉచితంగా ఆసుపత్రికి తీసుకుని వెళ్లి సహాయం అందిస్తుంటారు.సమాజానికి ఎన్నో సేవలు చేస్తున్న నగేష్ ఆటో డ్రైవర్ బిజ్జల నగేష్ కృషిని ప్రజలు అభినందిస్తున్నారు.

## చంద్రబాబునాయుడు కు సవాల్ చేసిన తమ్మినేన సీతారాం



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),ఏప్రిల్25:** ఆముదాలవలస హుందాతనంతో కూడిన రాజకీయాలు పూర్తిగా కనుమరుగయ్యే ప్రమాదం ఏర్పడిందని, ఇది ప్రజాస్వామ్యానికి పొంచి ఉన్న పెనుముప్పు వంటిదని ఆముదాలవలస నియోజకవర్గం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి తమ్మినేని సీతారాం ఆందోళన వ్యక్తం చేశారు.మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికలు ప్రచారంలో భాగంగా ఆమదాలవలస నియోజకవర్గ%శీ%లో జరిగిన సభ లో కూటమి తరఫున ప్రతిపక్ష నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనుసరిస్తున్న విధానాలు , మాట్లాడుతున్న మాటలను ప్రజలు క్షుణ్ణంగా గమనిస్తున్నారన్నారు. వైసీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి పై వ్యక్తిగత ఆరోపణలకే పరిమితం అవుతూ, తన హయాంలో ఏం జరిగిందో, ఏం చేశారో, ఏం చేస్తారో చెప్పుకోలేని దీనస్థితిలో ఉన్నారు అన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో నీచాతి నీచంగా హీనమైన ఆరోపణలకు ఒడికడుతున్నారన్నారు. ఎవరో ఇచ్చిన స్క్రిప్ట్ చదువుతూ ప్రజల్లో నవ్వులు పాలు అవుతున్న చంద్రబాబును చూస్తే జాలి వేస్తుంది అన్నారు. ఆముదలవలసలో తన పని అయిపోయిందంటూ అడ్డమైన ఆరోపణలు చేస్తున్న చంద్రబాబు, ఎన్నికల ఫలితాలు వెలువడే జూన్ 4 తర్వాత ఎవరు ఎక్కడికి పోతారో ప్రజలే నిర్ణయిస్తారని ఆయన సవాల్ విసిరారు. తెలుగుదేశం పార్టీని,సైకిల్ ని ప్రజలు బంగాళాఖాతంలో కలపటం ఖాయమని తమ్మినేని అన్నారు. ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తిని సైకో అని ఉచ్చరించటం చంద్రబాబు దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం అన్నారు. అదే తరహాలో జగన్మోహన్ రెడ్డి వ్యవహరిస్తే రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఇప్పటికే కనుమరుగయి ఉండేది అన్నారు. 2014 ఎన్నికల్లో 612 హామీలు ఇచ్చి ఎన్ని అమలు చేశారో చెప్పాలని తమ్మినేని డిమాండ్ చేశారు. చివరికి వెబ్సైట్ నుండి మేనిఫెస్టోను కూడా తొలగించారన్నారు. తల్లిని మరియు చెల్లిని మోసం చేశారంటూ పదేపదే జగన్మోహన్ రెడ్డిని విమర్శిస్తున్న చంద్రబాబు,గతం మరవకూడదని హెచ్చరించారు.ఎన్టీఆర్ కుటుంబంలో అగ్గి రాజేసి, మామనే వెన్నుపోటు పొడిచిన చరిత్ర చంద్రబాబుది అన్నారు. ఎన్టీఆర్ కు అసలైన వారసుడుగా చెప్పే హరికృష్ణను మానసిక క్షోభ కు గురిచేసి అతని చావుకు చంద్రబాబు కారణం అయ్యారన్నారు. చివరకు రాజశేఖర్ రెడ్డి కుటుంబంలోనూ అగ్గిరాజేసి తల్లిని,చెల్లిని వేరు చేసిన వక్ర బుద్ధిగల నాయకుడు చంద్రబాబు అన్నారు. ఏది ఏమైనా రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి, కూటమికి తగిన పరాభవం తప్పదని తమ్మినేని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు తమ్మినేని చిరంజీవి నాగ్ పట్టణ పార్టీ అధ్యక్షులు పొడుగు శ్రీనివాసరావు దుంపల శ్యామలరావు బొడ్డేపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు

# తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది.

ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ.



పి.సైదులు

ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

# రాహుల్ గాంధీ ప్రధానికావడం కాయం బలరాం నాయక్ ను భారీ మెజార్టీతో గెల్పపించాలి

**-బలరాం నాయక్ కి సంపూర్ణ మద్దతు**

**-ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),ఏప్రిల్25:**నెక్కొండ మండలం అలంకాని పేట గ్రామంలో సుమారు 100 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో చేరారు రెడ్లవాడ సొసైటీ డైరెక్టర్లు కోరుకొండ మల్లయ్య మాదా సుధాకర్,పొట్ట బత్తిని ఎలేందర్ మంగిశెట్టి రాజేశ్వర్ చీకటి వెంకన్న చీకటి 20 వెంకన్న సొల్లోటి లక్ష్మయ్య తోట వెంకన్న రాగిరి కుమారస్వామి మాసం యాక సాయిలు మైల సమ్మయ్య ఈద శ్రీను కోరుకొండ యాకయ్య వడ్డేపల్లి వెంకన్న సుధాకర్ కుంభ మురళి సుధాకర్ మొగిలి రమేష్ సతీష్ తాత శ్రీనివాస్ కర్పూరపు యాదగిరి మహిళా యాకయ్య గడిశెట్టి సమ్మయ్య గంగిశెట్టి జంపయ్య మాదాసు వెంకటేశ్వర్లు సముద్రాల రాహుల్ సముద్రాల శంకర్ కొమ్ము సమ్మయ్య చీకటి సమ్మయ్య మార్త నరసయ్య వీరితోపాటు 100 మంది కుటుంబాలు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు అనంతరం దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ... రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ కి మన నర్సంపేట నియోజకవర్గం నుంచి అత్యధిక మెజార్టీ ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సైనికులుగా పని చేయాలని అన్నారు కార్యక్రమంలో పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి పెండెం రామానంద్ మాజీ మార్కెట్ చైర్మన్ పాలయి శ్రీనివాస్ మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పర్వతమ్మమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్ మండల కాంగ్రెస్ నాయకులు కుసుమ చెన్నకేశవులు ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు లావుడియా తిరుమల్ బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గై లక్ష్మణ్ రావుల మైపాల్ రెడ్డి అలంకానిపేట గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు రాంపల్లి శ్రావణ్ మాజీ సర్పంచ్ ఇదంపాక ప్రకాశం సముద్రాల కనకయ్య ఎడ్ల కిష్టయ్య గాజుల కృష్ణ ఆకుల ఉప్పలయ్య సముద్రాల మల్లయ్య మాజీ ఎంపీటీసీ మాదాస్ పద్మా రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా క్రాంతి హై స్కూల్ 18వ, వార్షికోత్సవ దినోత్సవం



**-తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో,ఏప్రిల్25:**వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని క్రాంతి హై స్కూల్ లో నిర్వహించిన 18వ,వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించడం జరిగింది.ప్రతి విద్యార్థి యొక్క మూర్తిమత్వం ప్రతిభను బయటకు తీసే ఏకైక వ్యవస్థ విద్యా వ్యవస్థ అదే విధంగా పాఠశాలల్లోనే కొనసాగుతుందని పాఠశాల కరస్పాండెంట్ శ్రీరాముల నాగేశ్వర్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించడం జరిగింది.అదేవిధంగా క్రాంతి హై స్కూల్ చంద్రుగొండ గ్రామ ప్రజలు మరియుతల్లిదండ్రులు విద్యార్థుల తల్లిదండ్రులు అందరు కూడా పాల్గొని విద్యార్థుల యొక్క ప్రతిభను సంస్కృతిక కార్యక్రమాలను ఏకపాత్రాభినయం దుర్యోధన లాంటి ప్రదర్శనాలను తిలకించి ఆనందించటం జరిగింది, ప్రతి విద్యార్థి యొక్క మూర్తి మత్వం విద్యా వికాసం పాఠశాలలోనే మెరుగుపడుతుందిఅదేవిధంగా అత్యుత్తమమైనటువంటి ఫలితాలను అందించడంలో గ్రామీణ స్థాయిలోనే క్రాంతి హై స్కూల్ పేరుగాంచిందిగా తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ ఫలితాలలో రాష్ట్రంలోనే రెండో స్థానాన్ని సాధించినటువంటి విద్యార్థులలో క్రాంతి హై స్కూల్ విద్యార్థినులే ఉన్నారనిఅత్యుత్తమమైనటువంటి ఫలితాలను అందించడంలో గ్రామస్థాయి నుంచి తమదైన రీతిలో విద్య విధానాన్ని మెరుగుపరిచి విద్యార్థులకుఅందిస్తున్నటువంటి ఏకైక సంస్థ క్రాంతి హై స్కూల్ యాజమాన్యం మరియుపాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులతోనే సాధ్యమని పేర్కొన్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో అత్యద్భుతంగా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి పాఠశాల యొక్క భవిష్యత్తు ప్రణాళికను ప్రకటించడం జరిగింది.విద్యార్థుల యొక్క మనుగడను తీర్చిదిద్దే తరుణంలోప్రతిఉపాధ్యాయుడు తల్లిదండ్రుల కన్నా ఎక్కువ పాత్రను పోషిస్తారు అని, విద్యార్థులకు ప్రతి విషయాన్ని సమాజాన్ని అర్థం చేపించే విధంగా ఒక పాఠశాల మాత్రమే పనిచేస్తుందని పాఠశాల కరస్పాండెంట్ యాజమాన్యం శ్రీరాముల నాగేశ్వర్ , సుమన్, రాజమౌళి, రమేష్, సూరయ్య ,సదానందం, సంపత్ లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని లు.అనిత ,రమాదేవి ,మాధవి, రవళి, సౌజన్య ,అలేఖ్య ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ,పూర్వ విద్యార్థులందరూ పాల్గొనడం జరిగింది.

# ప్రతి ఓటరు ప్రజాస్వామ్య కాపలదారుడే

**-సమర్థులకు చోటు అరాచకం పై వేటు**

**-విచక్షణతో వినియోగించిన ఓటు పై ఆధారపడి ఉంటాయి**

**-జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ పరికిపండ్ల అశోక్**



**తొలి అక్షరం/ఇనుగుర్తి,ఏప్రిల్25:**ప్రజాస్వామ్య దేశంలో ప్రతి ఓటరూ కాపలదారుడే నని అరాచకం పై వేటు వేయాలంటే సమర్థులకు చోటు తగ్గాలంటే ఓటుతోనే సాధ్యమని, ప్రజల తలరాతను మార్చే విలువైన ఆయుధం ఓటు మాత్రమేనని, డబ్బు ఇతర ప్రలోభాలకు అమ్ముకోకుండా సమర్థున్ని సామాజిక స్పృహ గల వ్యక్తిని ఎన్నుకోవాలని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు, జాతీయ అవార్డు గ్రహీత- డాక్టర్ పరికిపండ్ల అశోక్ సూచించారు. ఇనుగుర్తి మండలం చిన్న ముప్పారం గ్రామంలో ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి చుక్కల ప్రవీణ్ అధ్యక్షతన జరిగిన ఓటరు చైతన్య సదస్సులో డాక్టర్ అశోక్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశ భవిష్యత్తు బాగుపడాలన్నా, యువతకు ఉపాధి అవకాశాలు పెంపొందాలన్నా, విలువలతో కూడిన సమర్థ ప్రభుత్వ ఏర్పాటు కావాలని, అందుకు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అత్యధిక శాతం ఓటర్లు ఓటును వినియోగించుకుంటే- అత్యధిక ప్రజల శాతం కోరుకున్న నాయకుడు ఎన్నికవుతాడని, లేనిచో అసమర్థులు ఎన్నికయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. రాజకీయాల పట్ల విద్యావంతులు, యువత నిర్లిప్తత్వ వ్యవహరిస్తున్న కారణంగా స్వాతంత్ర సిద్ధించి ఏడున్నర దశాబ్దాలు దాటినా కూడా ఇప్పటికీ ఇండియా అభివృద్ధి చెందుతున్న దేశం గానే మిగిలిపోయిందని, పేదరికం, అవిద్య, నిరుద్యోగం, అనారోగ్యం సమాజాన్ని పెనుభూతంలా పట్టిపీడిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మంచి నాయకత్వం లేకుండా మంచి ప్రభుత్వం సమాజం సాకారం కావని, మంచి నాయకులు సమాజానికి సేవ చేస్తే, దుష్ట నేతలు సంఘాన్ని దోచుకుంటారని, సమాజమే తమకు సేవ చేసే విధంగా మలుచుకుంటారని, మంచి నాయకున్ని ఎన్నుకోవడానికి, తద్వారా మంచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవడానికి- ప్రజలకు దక్కిన ఆయుధం ఓటేనని, ప్రజాస్వామ్య వ్యవస్థ పటిష్టంగా ఉంటాలంటే ప్రతి పౌరుడు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అనంతరం ఓటు హక్కు ప్రాధాన్యతపై రచించిన పోస్టర్లు,కరపత్రాలను అతిథులు ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సహజ, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ వినుకొండ శ్రీనివాస చారి, మాజీ సర్పంచ్ నరహరి, గ్రామ సభ్యులు రణధీర్ రెడ్డి, రాకేష్, ఎల్లమ్మ, లక్ష్మయ్య, ఆశా వర్కర్లు గీత, ఆదిలక్ష్మి, అంగన్వాడి టీచర్లు సరూప,మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# 15 స్థానాల్లో కాంగ్రెస్ విజయభేరి

**-ఆగస్టు 15 లోపు రైతులకు రెండు లక్షల రుణమాఫీ**

**-రాహుల్ గాంధీ దేశానికి ప్రధాని అవుతారు**

**-పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ సముద్రంలో కలవడం కాయం**

**-రాష్ట్రంలోనే అన్నింటికంటే మహబూబాబాద్ పార్లమెంటు లో రెండు లక్షల మెజారిటీతో అభ్యర్థి బలరాం నాయక్ ని గెలిపిస్తాం**

**-ఇనుగుర్తి కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు గంజి రాజేందర్ రెడ్డి**



**తొలి అక్షరం/ఇనుగుర్తి,ఏప్రిల్25:**ఆగస్టు 15 లోపు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు ఏకకాలంలో రెండు లక్షలు రుణమాఫీ చేస్తాడని, రైతు బాంధవుడుగా చరిత్రలో నిలిచిపోతాడని, మాట తప్పని మడమ తిప్పని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని ఇనుగుర్తి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంజి రాజేందర్ రెడ్డి గురువారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీల్లో ఐదు గ్యారంటీలు ఇప్పటికే విజయవంతంగా అమలవుతున్నాయని, ఎన్నికల అనంతరం మిగిలిన హామీలు కూడా అమలు చేస్తామని, ప్రతి ఒక్క నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ఓర్వలేక మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఏం చేయాలో అర్థం కాక బస్సు యాత్ర పేరుతో నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. కెసిఆర్ కేటీఆర్ హరీష్ రావుల పదేళ్ల ప్రభుత్వంలో ఎక్కడ చూసినా అవినీతి అక్రమాలే చోటుచేసుకున్నాయని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో 17 స్థానాల్లో 15 స్థానాలు కాంగ్రెస్ పార్టీ విజయభేరి మోగిస్తుందని, ఎన్నికల అనంతరం బిఆర్ఎస్ పార్టీని ప్రజలు సముద్రంలో కలుపుతారని అన్నారు. రాష్ట్రంలోనే అన్నింటికంటే మహబూబాబాద్ పార్లమెంటు లో రెండు లక్షల మెజారిటీతో అభ్యర్థి బలరాం నాయక్ ని గెలిపించి తీరుతామన్నారు. దేశానికి కాబోయే ప్రధాని రాహుల్ గాంధీనే నని స్పష్టం చేసారు.

### చిర్రగోని సారయ్య దశదినకర్మ కోమటిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంతాపం

**-కోమటిపల్లి మండల పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్,ఉమ్మడి గ్రామ పార్టీల అధ్యక్షులు రావుల మల్లేశం,**



**తొలి అక్షరం/ఇనుగుర్తి,ఏప్రిల్25:**ఇనుగుర్తి మండల కేంద్రంలోని కోమటిపల్లి గ్రామానికి చెందిన మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ మాజీ మండలాధ్యక్షుడు చిర్రగోని సారయ్య దశదినకర్మ సందర్భంగా కోమటిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంతాపం తెలిపి వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండదండగా ఉంటాం అదేవిధంగా ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్,ఉమ్మడి గ్రామ పార్టీల అధ్యక్షులు రావుల మల్లేశం, బానోత్ వీరు,రామావత్ కీమా,మాజీ సర్పంచులు ఇస్లావత్ బాలు, గుగులోతు భీమా, నాయకులు గోసుల యాకయ్య,ఉమ్మగాని ప్రభాకర్, నిమ్మల వెంకన్న,గుగులోత్ మహేందర్, ఆరెందుల రాజు,కన్నబోయిన వెంకన్న, మల్లామ్ యాకయ్య, మట్టి వెంకన్న, నునవత్ శ్రీను,బాణోత్ శంకర్,ఇస్లావాత్ లాలూ, ఇస్లావత్ లచిరామ్, మేకల బ్రమ్మం, తధితారులు పాల్గొన్నారు.


### ఘనంగా ప్రపంచ మలేరియా దినోత్సవం

**-గ్రామ ప్రజలకు అవగాహనా ఇస్తున్న ఎంఎల్ఎచ్పి డాక్టర్ రాజ్ కుమార్**



**తొలి అక్షరం/పెద్దవంగర,ఏప్రిల్25:**ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా పెద్దవంగర మండల కేంద్రం లోని వద్దేకొతపెల్లి గ్రామం లో గ్రామ ప్రజలకు మలేరియా వ్యాధి నివారణకు కోసం ఇలాంటి నిబంధనలు పాటించాలి అని తెలియచేస్తున్న డాక్టర్ రాజకుమార్ ప్రతి ఇంటిలో మురికి కాలువలు కానీ మురికి గుంతలు ఉండకుండా చూసుకోవాలని దోమలు పుట్టకుండా ఎప్పడికి అప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు ఉండకూడదని తెలియచేసినారు గ్రామం లో ఇలాంటి ఆరోగ్య సమస్యలు ఉన్న వెంటనే ఆయుష్మాన్ భారత్ సెంటర్ కి వచ్చి ఆరోగ్యం కాపాడుకోవాలని తెలియచేసినారు.ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం బూబా,ఆశ వర్కర్స్ రజిత,హేమలత,సోంబాబు,శ్రీరామ్ నవీన్ గుమ్మడివెల్లి వెంకటేశ్వర్లు,మురళి పాల్గొన్నారు.

## కొప్పుల ప్రమీల భౌతికయానికి నివాళులర్పించిన పలువురు నేతలు









**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,ఏప్రిల్25:**తిరుమలాయపాలెం మాజీ సర్పంచ్,మాజీ ఎంపీపీ మండల కాంగ్రెస్ నాయకులు కొప్పుల అశోక్ మాతృమూర్తి అయిన కొప్పుల ప్రమీల 64 సంవత్సరాలు రిటైర్డ్ టీచర్ గురువారం మృతి చెందారు.మృతి వార్త తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబీ స్వర్ణకుమారి జడ్పిటిసి బెల్లం శ్రీనివాస్ తెలుగుదేశం పార్టీ పాలేరు నియోజకవర్గం కన్వీనర్ కొండ బాల కరుణాకర్ రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ గులగట్టు ఎల్లయ్య చిలకపత్తిని కనకయ్య ఖమ్మం కార్పొరేటర్ బిజ క్లైమేంట్ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు మాజీ ఎంపీటీసీ కమ్మ కోమటి నాగేశ్వరరావు తిమ్మిడి హనుమంతరావు ఎంపీటీసీ గుగ్గిళ్ళ అంబేద్కర్ అజ్మీర బాలాజీ మల్లీడు రమేష్ కొప్పుల వెంకటరావు మల్లీడు భాగ్యమ్మ సిపిఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి సోమనపల్లి వెంకటేశ్వర్లు పులు గుజ్జు వెంకటస్వామి రాయల రాజా అంగిరేకుల పిచ్చయ్య అరుణోదయపాలెం పాలేరు డివిజన్ కార్యదర్శి కత్తుల మల్లయ్య ప్రమీల టీచర్ భౌతికయానికి సందర్శించి పూలమాలు వేసి విప్లవ జోహార్ అర్పించారు కుమారులైన కొప్పుల అశోక్ ని ఓదార్చి మనోధైర్యం కల్పించారు.

### నాగిరెడ్డి కనకారెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన

**-బారాస మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మాలోత్ కవిత**



**తొలి అక్షరం/దంతాలపల్లి,ఏప్రిల్25:**దంతాలపల్లి మండలం రేపోని గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు నాగిరెడ్డి వెంకట్ రెడ్డి తండ్రి అయిన నాగిరెడ్డి కనకారెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మహబూబాద్ పార్లమెంట్ అభ్యర్థి మాలోత్ కవిత.

ఈ కార్యక్రమంలో దంతాలపల్లి మండల పార్టీ అధ్యక్షులు ధర్మారపు వేణు,బీఆర్ఎస్ నాయకులు ఓలాద్రి మల్లారెడ్డి,వీరబోయిన కిషోర్,వెంకన్న,పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.ద

## పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి




**తొలి అక్షరం/ తొర్రూర్ రూరల్,ఏప్రిల్25:**తొర్రూర్ మండలం బోజ తండా టిక్యా తండా ఈదులకుంటా తండా లలో కాంగ్రెస్ కుటుంబ సభ్యుల వివహమహొత్సవా వేడుకలకు హాజరై పట్టు వస్త్రాలు అందజేసి నూతన వదువరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సుంచు సంతోష్ సీనియర్ నాయకులు పెద్దగాని సోమయ్య పట్టణ అధ్యక్షులు సోమా రాజశేఖర్ రాజేష్ వివిధ గ్రామాల అధ్యక్షులు పార్టీ సీనియర్ నాయకులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### అమ్మ నాన్న చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మామిడి కాయల పంపిణీ

**-అమ్మ తో వ్యవసాయ పనుల్లో సహకరించిన వారికి పండ్లు పంపిణీ ఆనందనీయం**

**-ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు గంజి శ్రీనివాస్ రెడ్డి**



**తొలి అక్షరం/ ఇనుగుర్తి,ఏప్రిల్25:**గత 4 సంవత్సరం ల క్రితం ఇనుగుర్తి మండల కేంద్రంలోని గంజి ఉపేంద్రమ్మ అనారోగ్యం తో మృతి చెందగా వారి కుమారుడు గంజి శ్రీనివాస్ రెడ్డి తమ వ్యవసాయ భూమిలో తన మాతృమూర్తి ఉపేంద్రమ్మ విగ్రహాన్ని ఏర్పాటు తో పాటు , ఉపేంద్రమ్మ స్మృతి వనం లో మామిడి మొక్కలు నాటారు. ఆ మొక్కలు పెద్దవై మామిడి కాయలను కాస్తున్నందున ఆ మామిడి పండ్లను వ్యాపారం దృష్ట్యా అమ్మకుండా తన అమ్మ తో వ్యవసాయ పనుల్లో తమ కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉన్న దాదాపు 80 కుటుంబాలకు మామిడి కాయలను ఉపేంద్రమ్మ జ్ఞాపకార్థం ఉచితంగా అందజేశారు.ఇంతే కాకుండా వనంలో నాటిన 33 చెట్లనుండి వచ్చే కాయలను భవిష్యత్తు లో ఇనుగుర్తి గ్రామంలోని చాలా కుటుంబాలకు పంపేందుకు ప్రయత్నిస్తానని శ్రీనివాస్ రెడ్డి అన్నారు.అమ్మ నాన్న చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి గతం లో గర్భిణీ స్త్రీలకు పోషక పదార్థాల పంపిణీ,పేద విద్యార్థులకు చదువుకోవటానికి మెటీరియల్ లు,డిక్షినరీ లు అందజేయడం తో పాటు ఎన్నో స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆవుల పద్మ,దుంపల యాకమ్మ, సోము వెంకటమ్మ,నరెడ్ల అండాలు,మహేంద్ర లు పాల్గొన్నారు.

తొలి అక్షరం

శుక్రవారం26 ఏప్రిల్ 2024

## వరంగల్ లోక్ సభ ఎంపీ అభ్యర్థిగా నామినేషన్ వేసిన మంగళపల్లి ఆశయ్య



**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,ఏప్రిల్25:**వరంగల్ పార్లమెంట్ ఇండిపెండెంట్ అభ్యర్థిగా తొర్రూర్ పట్టణ కేంద్రంనికి చెందిన మంగళపల్లి ఆశయ్య ఈరోజు నామినేషన్ వేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తనతోపాటు రాయిశెట్టి చంద్రయ్య కుంట కొమ్ము సోమయ్య పొట్టేళ్ల సోమయ్య మంగళపల్లి మల్లయ్య మంగళపల్లి నాగరాజు మంగళపల్లి వినయ్ కుమార్ గూడెల్లి దయాకర్ తొల కృష్ణ కుంట కొమ్ము నాగరాజు మంగళపల్లి బిక్షపతి గుడెల్లి గణేష్ మంగళపల్లి సన్నీ అనిల్ కుమార్ మహేష్ తదితరులు పాల్గొన్నారు

## నర్సంపేట నియోజకవర్గంలో పలు శుభకార్యాలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



**తొలి అక్షరం/చెన్నారవుపేట(నర్సంపేట),ఏప్రిల్25:**నియోజకవర్గంలోని దుగ్గొండి మండలం పిజి తండా గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు నునావత్ మంగమ్మ-సరియా నాయక్ కుమారుడు పవన్-కీర్తన చెన్నరావుపేట మండలం, కాల్ నాయక్ తండా గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుగులోత్ ఆగమ్మ-భద్రు నాయక్ కూమారుడు రాజు నాయక్ - అశ్విని,నల్లబెల్లి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి, మాజీ సర్పంచ్ కొత్తపల్లి కోటి లింగాచారి కుమారుడు ప్రణీత్-శ్రీలక్ష్మి' ల రిసెప్షన్ వేడుకలకు హాజరై నూతన వధూవరులనుఆశీర్వదించడం జరిగింది.కార్యక్రమంలో మండల పార్టీ ఎంపిటిసిలు, మండలనాయకులు,పిఎసిఎస్ ఛైర్మన్లు,గ్రామ పార్టీ ముఖ్య నాయకులు,తాజా మాజీ సర్పంచ్ లు క్లస్టర్ భాద్యులు, తదితరులు పాల్గొన్నారు.

## అత్యుత్తమ ఫలితాలను అందించిన నెక్కొండ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల (బాలికలు)



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),ఏప్రిల్25:**వరంగల్ జిల్లా నెక్కొండ మండలకేంద్రంలోనితెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ ప్రకటించిన 2023 -24 విద్యా సంవత్సరంలోని పరీక్ష ఫలితాలలో తెలంగాణ స్టేట్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీ గర్ల్స్ నెక్కొండ విద్యార్థిని లు అద్భుతమైన ప్రతిభను రాష్ట్ర స్థాయిలో రెండవ ర్యాంకింగ్ లో కళాశాలను మంచి స్థాయిలో నిలిపిన కళాశాల ప్రిన్సిపల్ చింతం రవీందర్ తెలిపారు. బై పి సి గ్రూపు మొదటి సంవత్సరం నందు 440 కి గాను 437 ఎం, సుస్మిత స్టేట్ సెకండ్ ర్యాంక్, 435 యస్, మనీషా , 435 కే ,లోహిత, 432 సిహెచ్ ,ఉష అదే విధంగా ఎం పీ సీ గ్రూప్ ఫస్ట్ ఇయర్ నందు 470 మార్కులకు గాను ఏ ,తేజ 467 ,కే, హాసిని,. 466 ఎం, ప్రతీక, 466 ,ఎన్ ,కీర్తి చందన 466 ,కే ,సాయి గీత 466 ఇలా మొత్తం అత్యధికంగా 41 మందిలో 35 మంది గాను 400 పైకి మార్కులు సాధించడం జరిగింది.అదేవిధంగా బై పి సి సెకండియర్ గ్రూపు నందు1000 మార్కులకు గాను పి, రమ్యశ్రీ 986 ,ఎం ,అఖిల 983 ,టీ స్వాతి 983 ,ఎం పీ సీ సెకండ్ ఇయర్ గ్రూపులందు 1000 మార్కులకు గాను డి పూజిత, 985 సిహెచ్, వర్షిత 984 ,కే ,తేజస్వి 980 మరియు 900 పైగా మార్కులు సాధించిన వారిలో మొత్తం 48 గాను 25 మందికి పైగా సాధించడం జరిగింది. ఇంతటి అద్భుత ప్రతిభను కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు వారికి ఎల్లవేళలా ధైర్యాన్ని ప్రోత్సహించిన బై పి సి,కల్పనా మేడం, ఎం,పీ,సీ వినీత మేడం మరియు తల్లిదండ్రులకు వారికి విద్యాభివృద్ధికి కృషి చేసిన అధ్యాపకులకు ప్రిన్సిపల్ చింతం,రవీందర్అభినందనలు తెలియజేశారు.

## గోవర్ధన్ మాధవయ్య గృహప్రవేశ పూజాది కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే పెద్ది



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),ఏప్రిల్25:**నెక్కొండ మండలంకేంద్రంలోని పనికర గ్రామ మాజీ ఉపసర్పంచ్ గోవర్ధన్ మాధవయ్య నూతనంగా నిర్మించుకున్న గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరైన మాజీ శాసన సభ్యులు బిఆర్ఎస్ పార్టీ నేత పెద్దిసుదర్శన్ రెడ్డి.ఈ సందర్భంగా మాధవయ్యకు శు భాకాంక్షలు తెలియజేయడం జరిగింది అంతేకాకుండా ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల పార్టీ అధ్యక్షులు క్లస్టర్ భాద్యులు, పిఎసిఎస్ ఛైర్మన్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ ఫలితాల్లో రాష్టస్థాయి ర్యాంకు సాధించిన గౌతమీ పాఠశాల పూర్వ విద్యార్థికి సన్మానం




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),ఏప్రిల్25:**నెక్కొండ మండల కేంద్రంలోని స్థానిక గౌతమి విద్యానికేతన్ పాఠశాల పూర్వవిద్యార్థి ఇంటర్మీడియట్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించిననందున పూర్వ విద్యార్థి సుంకరి విశాల్ ను గౌతమి విద్యానికేతన్ హై స్కూల్ యాజమాన్యం ఘనంగా సత్కరించింది.ఈ విద్యార్థి 2022-23 విద్యా సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన చేశాడుఇంతటి ప్రతిభను కనబరిచిన విద్యార్థికి గురువారం కరస్పాండంట్ మురళీధర్, ప్రిన్సిపాల్ కల్పన, ఉపాధ్యాయ బృందం అభినందించి శాలువాతో సత్కరించి,జ్ఞాపికను అందజేశారు.

# అవినీతి రహిత పాలన అభివృద్ధి కావాలంటే బీజేపీ పార్టీని గెలిపించుకుందాం

-బిజెపి ఎంపీ అభ్యర్థి గెలుపు కోసం ఇంటింటా ప్రచారం

-కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రావడం ఖాయం

-మూడు లక్షల మెజార్టీతో గెలుపు ఖాయం

-బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా జనరల్ సెక్రెటరీ సంజయ్



**తొలి అక్షరం/నర్సింహులపేట,ఏప్రిల్25:**కేంద్ర ప్రభుత్వ పథకాలు మౌలిక వసతుల ద్వారా తెలంగాణ రాష్ట్రంలో పది ఏళ్లలో లక్ష కోట్ల రూపాయలు తెలంగాణ రాష్ట్రానికి పంపిణీ చేసి తెలంగాణ అభివృద్ధిలో కేంద్ర ప్రభుత్వం భాగస్వామ్యం అయిందని బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా జనరల్ సెక్రెటరీ దారెల్లి సంజయ్ అన్నారు. మండలంలోని రామన్నగూడెం గ్రామంలో మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సీతారాం నాయక్ గెలుపు కోసం ఇంటింట తిరుగుతూ ప్రచారం నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ.500 ఏండ్ల హిందువుల కల సహకారం చేసి అయోధ్య రామ జన్మభూమిలో భవ్యమైన భాలరామ మందిరం నిర్మించారన్నారు.భారతదేశాన్ని కుల మతాలకు అతీతంగా అభివృద్ధి పరిచి పేదలకు,రైతులకు ఎన్నో సంక్షేమ పథకాలను అందించిన దేశ్ క నేత పీఎం నరేంద్ర మోడీ అని అన్నారు.మూడవసారి కేంద్రంలో హ్యాట్రిక్ విజయంతో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏర్పడాలంటే కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి మహబూబాద్ పార్లమెంట్ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.దేశం అభివృద్ధి చెందాలంటే దేశానికి సమర్థులైన నాయకున్ని ఎన్నుకోవడంలో అభివృద్ధి యధా విధిగా కొనసాగాలంటే ఓటు ద్వారా మనము కూడా దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం కలిగి ఉండాలన్నారు.ప్రపంచ దేశాలు కరోనా మహమ్మారితో లక్షల్లో ప్రాణాలు పోతున్న సమయంలో,దేశ మన దేశంలో కరోనా వాక్సిన్ నీ దేశ ప్రజలకు అందించి దేశాన్ని కరోనా మహమ్మారి పట్టిపీడిస్తున్నప్పుడు కరోనాను అత్యంత సామర్థంగా ఎదుర్కొన్న దేశంగా భారతీయులందరికీ ఉచిత వ్యాక్సిన్ పంపిణీ చేసి ప్రజల ప్రాణాలను కాపాడారనీ అన్నారు.ములుగులో సమ్మక్క సారక్క కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం,కాజీపేటలో రైల్వే మ్యాను ఫ్యాక్చరింగ్ యూనిట్,కృష్ణానది జలాల పంపిణీలో తెలంగాణకు న్యాయమైన వాటా కోసం ట్రిబ్యునల్ ఏర్పాటు,పసుపు బోర్డు ప్రకటనతో నెరవేరిన రాష్ట్ర రైతుల చిరకాల స్వప్నం ఇలా చెప్పుకుంటూ పోతే కేంద్ర ప్రభుత్వ పథకాలు ఎన్నో తెలంగాణ రాష్ట్రానికి అందజేశారన్నారు.కావున ఓటర్లు ఆలోచించి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బేతమల్ల రాజశేఖర్, తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# మోడీ ప్రభుత్వాన్ని ఢిల్లీ నుండి తరిమికొట్టాలి

బీజేపీ అబద్ధపు ప్రచారాలు నమ్మొద్దు

/రాష్ట్రాన్ని అప్పుల కుప్పగామార్చిన 10 ఏళ్ల కేసీఆర్ పాలన

-ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**తొలి అక్షరం/చెన్నారవుపేట(నర్సంపేట),ఏప్రిల్25:**మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ని అధిక మెజార్టీతో గెలిపించాలి మోడీ ప్రభుత్వాన్ని ఢిల్లీ నుండి తరిమికొట్టాలని బీజేపీ అబద్ధపు ప్రచారాలు ప్రజలు నమ్మొద్దని ప్రభుత్వ సంస్థలను అమ్మే బీజేపీ కావాలా దేశ అభివృద్ధికి పాటుపడే కాంగ్రెస్ పార్టీ కావాలో ప్రజలే ఆలోచన చేయాలని స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో భాగంగా నర్సంపేట పట్టణానికి చెందిన మాజీ వార్డు సభ్యులు సీనియర్ నాయకుడు గండి గిరి తోపాటు 30 కుటుంబాలు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే పేదలకు ఏడాదికి 100 రోజులు పని కల్పించాలని ఉపాధి హామీ చట్టం తీసుకచ్చిందని కానీ ఇప్పుడున్న బిజెపి ప్రభుత్వం కేవలం ఏడాదికి 42 రోజులె పని కల్పిస్తుంది అని మళ్ళీ కేంద్రములో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఏడాదికి 100 రోజులు పని కల్పించడంతో పాటు గతంలో మాదిరిగానే పని ముట్లు అందిస్తామని ఉపాధి హామీ కూలీలకు రోజుకు 400 రూపాయలు అందిస్తామని అన్నారు. మహిళలు, యువకులు, శ్రామికులు, రైతులతో పాటు ప్రతీ ఒక్కరికిసమన్యాయం అందించాలన్నదే రాహుల్ గాంధీ లక్ష్యం యువకుల బలిదానాలు చూసి సోనియమ్మ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది.కానీ ఇచ్చిన తెలంగాణను కెసిఆర్ దుర్మార్గపు పాలనతో సర్వనాశనంచెశారు కల్వ కుంట్ల కుటుంబ పాలనలో రాష్ట్రాన్ని అన్ని రకాలుగా దోచుకున్నారు రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని 10ఏళ్ల కేసీఆర్ పాలనలో అవినీతి,ఆక్రమాలు తప్ప ఏమి లేదు.సోనియా గాంధీ, రాహుల్ గాంధీ నాయకత్వంలో 5 న్యాయలతో ప్రజలకు న్యాయం జరుగుతుంది అసెంబ్లీ ఎన్నికలలో 6 గ్యారంటీ లు ఇచ్చామని ఇప్పటికే 5గ్యారంటీలను అమలు చేశామని రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయం అని అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంపొందించడానికి కృషి చేస్తామని మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారుఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్,జిల్లా అధికార ప్రతినిధి తక్కళ్లపెల్లి రవీందర్ రావు మాజీ మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నర్సంపేట మండల అధ్యక్షులు బానోతు లక్ష్మణ్ నాయక్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ మాజీ వైస్ ఎంపీపీ చింతల సాంబరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, 16వ వార్డు అధ్యక్షులు బాణాల శ్రీనివాస్-ప్రసన్న, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తుమ్మలపెల్లి సందీప్ పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొంకిస మదన్ కుమార్ గౌడ్,పంబి వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బయ్యారం ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయనందున బిజెపిని,బిఆర్ఎస్ లను తరిమేయాలి

-సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి




**తొలి అక్షరం/కురవి,ఏప్రిల్25:** కొరవి మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో నియోజకవర్గ కౌన్సిల్ సమావేశంలో అటు కేంద్రంలో గాని ఇటు రాష్ట్రంలో 10 సంవత్సరాల నుంచి ప్రజా పాలన గావించి బయ్యారంలో ఇప్పటివరకు ఉక్కు పరిశ్రమను నెలకొల్పలేదని బిజెపిని, బిఆర్ఎస్ ఈ ఎన్నికలలో అంతమొందించాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి దుయ్యబట్టారు. నియోజకవర్గ కౌన్సిల్ సమావేశంలో రామ గొని రవి అధ్యక్షతన జరగగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. బయ్యారంలో ఉక్కు పరిశ్రమ గాని, కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, గిరిజన యూనివర్సిటీ లను ఏర్పాటు చేయలేని దద్దమ్మలని, బిజెపి బిఆర్ఎస్ రెండు పార్టీలు తోడు దొంగలేనని ఆయన దుయ్యబట్టారు. సార్వత్రిక ఎన్నికల్లో ప్రజల తగిన బుద్ధి చెప్పాలని ఆయన కోరారు. ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలు, నల్లధనాన్ని వెలికి తీస్తా అని, రైతుల ఆదాయం పెట్టింపు చేస్తారని మాయమాటలు ప్రగల్భాలు పలికి గత పది సంవత్సరాలుగా ఎప్పుడు లేని విధంగా నిరుద్యోగిత 2.1 నుంచి 8.1 శాతం పెరిగిందని ఆయన అన్నారు . ఆకలి , పేదరికం , అసమానతలు విపరీతంగా పెరిగాయని , కార్పొరేటర్లలకు దేశ సంపద కారు చౌకగా దోచి పెడుతుందని ఆయన అన్నారు . ఈ కార్యక్రమంలో సిపిఐ కురవి మండల కార్యదర్శి కరణం రాజన్న,మారగాని బాలకృష్ణ, దంతాలపల్లి మండల కన్వీనర్ పోలేపాక వెంకన్న , తురక రమేష్ , బొల్లం ఉప్పలయ్య , బూరుగుల కృష్ణ , కలగూర నాగరాజు,నర్సింగం గుర్వయ్య, అప్పాల వెంకన్న ,నిలుగొండ నాగేశ్వరరావు ,బొల్లం అనీల్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశం దోతి కట్టుట ఫంక్షన్ కి హాజరైన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**తొలి అక్షరం/చెన్నారవుపేట(నర్సంపేట)ఏప్రిల్25:**నర్సంపేట మండలం మర్రి నర్సయపల్లి గ్రామానికి చెందిన రాజ్ కుమార్ నూతన గృహప్రవేశం మరియు రాజ్ కుమార్ కుమారులకి దోతి కట్టుట ఫంక్షన్ కి ముఖ్యఅతిథిగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై చిన్నారులను ఆశీర్వదించి మరియునూతనగృహప్రవేశాన్ని రిబ్బను కట్టింగ్ చేసి ప్రారంభించారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు


## ఉప్పరపల్లి అంగన్వాడి కేంద్రంలో ఎర్లీ చైల్డ్ ఎడ్యుకేషన్ నిర్వహణ



**తొలి అక్షరం/చెన్నారావుపేట,ఏప్రిల్25:**చెన్నారావుపేట మండలంకేంద్రంలోని ఉప్పరపల్లి గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో ఎర్లీ చైల్డ్ కేర్ ఎడ్యుకేషన్ (ఈసీసీ)ను ఘనంగా నిర్వహించడం జరిగినది ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ విజయలక్ష్మి మాట్లాడుతూ...అంగన్వాడీ పిల్లలకు ఆటల పాటలతో పాటు నాణ్యమైన విద్య పౌష్టికాహారాన్ని అందిస్తున్నట్లుగా వివరించడం జరిగింది. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఇంగ్లీష్ తెలుగు మాధ్యమాలలో బోధనలు కూడా జరుగుతున్నాయని వివరించడం జరిగింది.ప్రభుత్వం ద్వారా లభించే ఈ చక్కటి అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ప్రైవేటుపాఠశాలలకుఏ మాత్రం తక్కువకాకుండా చక్కటి విద్యాబోధన అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ విజయలక్ష్మి రజిత సరోజన ఆయాలు నీలమ్మ కట్టమ్మ శారద కమలమ్మ మరియు గర్భిణీ స్త్రీలు బాలింతలు మహిళలు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి వలసలు

-పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఝాన్సీ రెడ్డి



**తొలి అక్షరం/పెద్దవంగర,ఏప్రిల్25:**తొర్రూర్ పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్దవంగర మండలం వడ్డేకోతపల్లి గ్రామానికి చెందిన ముత్తినేని రమాదేవి శ్రీనివాస్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, తంగలపల్లి మల్లికార్జున చారి రైతు సమన్వయ కమిటీ చైర్మన్ వారితో పాటు గౌడ సంఘ అధ్యక్షులు మద్దెల గురువయ్య యాదవ సంఘ అధ్యక్షులు పల్లె కొమురయ్య. ముత్తినేని రమేష్. వీరన్న. శతీష్. బొల్లు యాకన్న. జంగిలి సోమయ్య. ఆంధ్ర చారి. రఘు. యాకన్న. మంజుల. కొమురయ్య. రాంకోటి. హర్యా.25 మంది బిఆర్ఎస్ పార్టీకి రాజినామా చేసి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి వారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమం లో మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ నెమరుగొమ్ములు ప్రవీణ్ రావు, సీనియర్ నాయకులు నెహ్రు నాయక్, పిఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, మండల అధ్యక్షులు ముద్దసాని సురేష్, ఉపాధ్యక్షులు మురళి, ముఖ్యనాయకులు, మాజీ సర్పంచ్ లు, యూత్ నాయకులు, సోషల్ మీడియా మిత్రులు, ముఖ్య నాయకులు,, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..

## నూతన దంపతులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ నాయకులు



**తొలి అక్షరం/కురవి,ఏప్రిల్25:**కురవి మండలంలోని జగ్యా తండ లో యూనియన్ బ్యాంక్ ఉద్యోగి అయిన నరేష్-వైష్ణవి ల వివాహానికి టిఆర్ఎస్ నాయకులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ జిల్లా నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు తోట లాలయ్య, టిఆర్ఎస్ రాష్ట్ర యూత్ యువజన నాయకులు గుగులోతు రవి నాయక్, మాజీ ఎంపీపీ గుడిబొయిన రామచంద్రయ్య, మొగిలిచర్ల ఎంపిటిసి చల్లగుండ్ల గణేష్, టిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు వెంకట్య నాయక్, టిఆర్ఎస్ నాయకులు రవి నాయక్, శంకర్ నాయక్ టిఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షులు పెదబోయిన శ్రీశైలం, సీనియర్ నాయకుడు భాస్కర్ నాయక్, బావు సింగ్, ప్రవీణ్, గణేష్, శేఖర్, బాలు తదితరులు ఉన్నారు.